క్లుప్తంగా

మొక్కలు నాటుదాం


మొక్కలు నాటుతున్న స్వచ్ఛంద సేవకులు

చిట్వేలి : మండల కేంద్రమైన చిట్వేలి హిందూ శ్మశాన వాటిక వద్ద సోమవారం చిట్వేలికి చెందిన స్వచ్ఛంద సేవకులు చెట్లను నాటారు. పర్యావరణ సంరక్షకులు నూతి సత్యం, గాడి ఇంతియాజ్ అహ్మద్‌లు కొబ్బరి, పూల, వేప, కానుగ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఇంతియాజ్ అహ్మద్ మట్లాడుతూ చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

మైనర్లకు వాహనాలివ్వద్దు

రాయచోటి టౌన్ : మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ బీవీ చలపతి హెచ్చరించారు. సోమవారం రాత్రి రాయచోటి పట్టణంలోని పలు ప్రాంతాలలోని కూడళ్ల వద్ద మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని అర్బన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా వేశారు. ఇకపై మైనర్లకు వాహనాలిస్తే ఇచ్చిన వారిపై కేసులు బనాయిస్తామని హెచ్చరించారు.

పదవీ విరమణ సత్కారం


సుబ్రమణ్యంను సత్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

లక్కిరెడ్డిపల్లి : పంచాయతీరాజ్ శాఖలో మండల ఇంజనీర్ బాధ్యతలు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన బాలసుబ్రమణ్యంను ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వృత్తి పరంగా ఆయన మండలానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. శేష జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీడీఓ అంబాబత్తిన రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, ఏపీఎం నిరంజన్ రెడ్డి, ఈఓపీఆర్‌డీ సుధారాణి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ రెడ్డి, చెంగ్రాయుడు, రమణయ్య, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, రామయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పసుపులకు పురస్కారం


పురస్కారం అందుకుంటున్న రాజశేఖర్

చిట్వేలి : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల బోధకుడిగా, ఎన్‌సీసీ అధికారిగా వ్యవహరిస్తున్న పసుపుల రాజశేఖర్‌ను ఆచార్య దేవోభవ జాతీయ పురస్కారం–2025 వరించింది. ఈ మేరకు ఆదివారం బాపట్ల జిల్లా వేటపాలెంలో యువతేజ ట్రస్టు, కలాం విజన్ సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు చీఫ్ సూపరింటెండెంట్ పీవీసీ అంజలీ కుమారి, సంస్థ చైర్మన్ ఎస్.కరిముల్లా, డాక్టర్ నారాయణ స్వామి చేతులమీదుగా అవార్డును అందుకున్నట్టు రాజశేఖర్ ఇక్కడి విలేకరులకు చెప్పారు.

ఇంటి స్థలాలు కేటాయించండి

పుల్లంపేట : తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ ప్రజలు తహసీల్దార్ పుల్లారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గతంలో రైల్వేలైన్ విస్తరణ పనుల్లో భాగంగా తాము ఇంటి స్థలాలు, భూములు కోల్పోయామని, అందుకు బదులుగా రైల్వేశాఖ వారు రెవెన్యూ వారికి భూమి అప్పగించారన్నారు. సంబంధిత భూమిని పట్టాలుగా మార్చి తమకు కేటాయించాలని వారు కోరారు. విచారించి న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీనిచ్చారు.

వాలీబాల్ టోర్నీ విజేత కడప



విజేతకు చెక్కును అందిస్తున్న లక్ష్మినారాయణ

ఓబులవారిపల్లె : మంగంపేట సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఓపెన్ టోర్నమెంట్ ఫైనల్‌లో కడప జట్టు విజేతగా నిలిచింది. మూడు రోజుల పాటు జరిగిన వాలీబాల్ పోటీల్లో దాదాపు పదిహేను జట్లు పాల్గొనగా సోమవారం జరిగిన ఫైనల్ పోటీలో శ్రీకాళహస్తీ, కడప జట్లు తలబడ్డాయి. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో కడప జట్టు విజేతగా నిలిచి ట్రోఫీతోపాటు చెక్కును అందుకున్నారు.

అక్రమ అరెస్టులు నిలబడవు

పుల్లంపేట : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మిథున్‌రెడ్డి చేయని తప్పును కూటమి ప్రభుత్వం ఆపాదిస్తూ తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. ఎల్లో మీడియా రాతలను చార్జ్‌షీట్లో నమోదు చేసి సిట్ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. అలాగే బెయిల్ మంజూరు రావడం పట్ల వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముస్తాక్, ఎం.శంకర్ రెడ్డి, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు రామనాథం, సుదర్శన్ రెడ్డి, పార్థసారథి, రాంబాబు, మడగలం శ్రీను హర్షం వ్యక్తం చేశారు.

కూటమి కుట్రలను డిజిటల్ బుక్‌లో నమోదు చేద్దాం

- డిజిటల్ బుక్‌తో వైఎస్సార్‌సీపీ శ్రేణులకు భరోసా
- ఇబ్బంది పడిన ప్రతి కార్యకర్తకు అండగా అధినేత వైఎస్ జగన్
- క్యూఆర్ కోడ్ ఆవిష్కరణలో నాయకులు


వీరబల్లి: డిజిటల్ బుక్‌ను క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఒంటిమిట్ట : వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి, రాష్ట్ర మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు మోపడమే కాక నిర్మాణాలను కూల్చివేశారన్నారు. అందులో రాచగుడిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త శివయ్య అనే వ్యక్తిపై ప్రభుత్వ భూమిని ఆక్రమించాడంటూ అక్రమ కేసు నమోదు చేయగా, మరోవైపు గంగపేరూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అబ్బిరెడ్డి అనే వ్యక్తికి జీవనాధారమైన సిమెంట్ దిమ్మెల ఫ్యాక్టరీని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అన్యాయంగా కూల్చివేశారని, వీటిని డిజిటల్ బుక్‌లో నమోదు చేసి కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించి కుట్రల్లో భాగం పంచుకున్న వారిని చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. అలానే ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే విధంగా రాబోయే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ మెంబర్ రఫీ, సర్పంచులు మేరువ శివనారాయణ, ముమ్మడి లక్ష్మీ నారాయణరెడ్డి, ఉప సర్పంచులు బ్రహ్మానందరెడ్డి, మరళి, వైఎస్సార్‌సీపీ నాయకులు కూండ్ల ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, జేసీబీ సుబ్బారెడ్డి, మల్లిరెడ్డి, మాధవరెడ్డి, ఈగ హరిప్రసాద్‌రెడ్డి, ఈగ రామసుబ్బారెడ్డి, నాగార్జునరాజు, తుమ్మలపెంట శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, కత్తి నరసింహులు, ముస్లిం మైనారిటీ నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త మొబైల్లో యాప్ ఉండాలి

సుండుపల్లె : అక్రమాలను నియంత్రించే ఆయుధంగా డిజిటల్ బుక్ ఉంటుందని మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్ రామస్వామిరెడ్డితో పాటు మండల నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులకు రాజకీయ వేధింపులపై పోరాటం చేసేందుకు డిజిటల్ బుక్ ఆయుధంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇస్మాయిల్, మధుసూదన్‌రెడ్డి, రెహమాన్‌ఖాన్, నాగేంద్రనాయక్ చౌహాన్, చంద్రనాయక్, సర్పంచ్ రామాజయచంద్ర, రఫీక్, ఎంపీటీసీ నాగేశ్వరరావు, శేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, రాజశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లిలో..

వీరబల్లి : వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను వేధించడమే లక్ష్యంగా సాగుతున్న కూటమి పాలనను ఎదుర్కొని కార్యకర్తలకు అండగా ఉండేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్ డిజిటల్ బుక్ తీసుకొచ్చారని మండల మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగిరెడ్డిలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వారు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నరేష్ స్వామి, ఆరం రెడ్డి, మల్లు వీరనాగిరెడ్డి, ఓదివీడు సర్పంచ్ శివరామ్, మాజీ సర్పంచ్ రమణ, ఈసీ మెంబర్ మల్లేష్ గౌడ్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

సిద్దవటం : మండలంలోని భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో సోమవారం సాయంత్రం సిద్దవటం మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు పెట్రేగిపోతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు డిజిటల్ బుక్‌ను తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, కెవి సుబ్బయ్య, కృష్ణచైతన్య, ఎల్లయ్యయాదవ్, వావిళ్ల శ్రీనివాసులురెడ్డి, ఏకుల రామిరెడ్డి, ముసలి శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సిద్దవటం మండలం భాకరాపేటలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ


సుండుపల్లె: క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన నాయకులు


ఒంటిమిట్ట: డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అన్యాయాలపై ఫిర్యాదు చేయండి


డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణలో మండల నాయకులు, కార్యకర్తలు

నందలూరు : కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసే విధంగా పాలన సాగిస్తోందని, దీనిని ఎదుర్కోవడానికి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ తీసుకొచ్చారని మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో డిజిటల్ బుక్ క్యూర్ కోడ్‌ను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గోపిరెడ్డి మాట్లాడుతూ డిజిటల్ బుక్‌ని రెండు మార్గాల్లో వినియోగించవచ్చని ఆన్‌లైన్ ద్వారా కానీ, ఐవీఆర్ఎస్ నెంబర్ 040–49171718 ద్వారా కానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యకర్తలు తమకు జరిగిన అన్యాయాలు, రాజకీయ దాడుల వివరాలను ఫొటోలు, వీడియోల ఆధారంగా బుక్‌లో నమోదు చేయవచ్చన్నారు. రెడ్ రాజ్యాంగ కుట్రలను ప్రజలకు వివరిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గొబ్బిళ్ల త్రినాథ్, నడివీధి సుధాకర్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, బూసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కసిరెడ్డి నరసింహారెడ్డి, మోడపోతుల సుధా, ఉప సర్పంచ్ ఇబ్బు, ముమ్మడిశెట్టి సుధాకర్, గోల్డ్ మస్తాన్, మహబూబ్‌బాషా, విజేయుడు, దుర్గయ్య, అరవింద్, బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

- కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్
- హర్షం వ్యక్తం చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఓబులవారిపల్లె : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి బెయిల్ మంజూరైందన్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకొన్నారు. తమ అభిమాన నాయకుడు, రాజంపేట ఎంపీ విడుదల అవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సర్పంచ్ ఎస్పీ జయపాల్‌రెడ్డి అధ్వర్యంలో, మంగంపేట కాపుపల్లె గ్రామంలో రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ సంబరాలు జరిపారు. జై జగన్.. జై మిథున్‌రెడ్డి అంటు నినాదాలు చేశారు. కూటమి కుట్రలు ఎక్కువ కాలం నిలవవని ఈసందర్భంగా నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లి : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సోమవారం బెయిల్ మంజూరు అవ్వడంపై లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో కలిసి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ రావడంతో ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణగదొక్కాలని చూస్తున్నారని, ప్రజా క్షేత్రంలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేకనే అక్రమ కేసులు బనాయించడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు సుబ్బరాయుడు, లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, రమణయ్య, చెంద్రాయుడు, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, సుబ్బయ్య, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రైల్వేకోడూరు అర్బన్: న్యాయం గెలిచిందంటూ కోడూరులో వైఎస్సార్‌సీపీ నాయకుల ఫ్లెక్సీల ప్రదర్శన

అధికార పార్టీ వేధింపులు సాగవు

రైల్వేకోడూరు అర్బన్ : అధికార కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అక్రమ కేసుల పర్వం ఎంతో కాలం సాగవని, ఎంపీ మిథున్‌రెడ్డి కడిగిన ముత్యం అని సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద న్యాయం గెలిచిందంటూ ఫ్లెక్సీలతో ఆనందోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ వేధింపులకు ఎవరూ భయపడవద్దని తెలిపారు. న్యాయస్థానాలు ప్రతి పౌరుడికి అండగా ఉంటాయని చెప్పారు. అలాగే ఎంపీకి అక్రమ లిక్కర్ స్కామ్‌లో బెయిల్ రావడంపై కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. కూటమి వేధింపులకు ప్రజలు జవాబు చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సుబ్బరామరాజు, వినోద్, రాజగోపాల్, రమణ, సుదర్శన్‌రాజు, హరికృష్ణారెడ్డి, కంభం శ్రీనివాసులురెడ్డి, గిరి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


లక్కిరెడ్డిపల్లె: మిఠాయిలు తినిపించుకుంటున్న ఎంపీపీ, మాజీ ఎంపీపీలు


ఓబులవారిపల్లె: మంగంపేట కాపుపల్లెలో టపాసులు కాలుస్తున్న తల్లెం భరత్‌రెడ్డి

రెడ్ బుక్ రాజ్యాంగం నిలవదు


టక్కోలు శివారెడ్డి

ఒంటిమిట్ట : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఒంటిమిట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ పార్టీ కండువా కప్పుకున్న అభిమాని దగ్గర నుంచి ఎంపీలను ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో ముందుకు పోతోందన్నారు. అదే ధోరణిలో ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. 71 రోజుల తరువాత మిథున్ రెడ్డికి బెయిల్ రావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రేణులు బాణసంచాలు పేలుస్తూ, డప్పు వాయిద్యాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు.

బెయిల్ మంజూరుపై హర్షం

రామాపురం : రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి సోమవారం ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

సోమవారం ఆయన రామాపురంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని లిక్కర్ స్కాం అంటూ అక్రమంగా అరెస్టు చేసి 69 రోజులు పాటు జైల్‌లో నిర్బంధించడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణగదొక్కాలని చూస్తున్నారని, ప్రజాక్షేత్రంలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక ఇలాంటి అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేసి అభివృద్ధి వైపు నడవాలని హితవు పలికారు.

తగ్గించిన జీఎస్టీ అమలవుతోందా?

రాజంపేట రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించామని గొప్పలు చెబుతున్న జీఎస్టీ నిజంగా అమలవుతోందా అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూల భాస్కర్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో ఉన్న షో రూంలలో ధరల పట్టిక లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గతంలో ఉన్న ధరలు జీఎస్టీ తగ్గించిన తరువాత ధరల మధ్య ఉన్న వ్యత్యాసం కస్టమర్లకు తెలియటం లేదన్నారు. వ్యాపారులు తమ సొంత ఎజెండాతో జీఎస్టీ వసూలు చేస్తూ వ్యాపారాలు చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలను నిలువునా దోచేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా అని నిలదీశారు. తక్షణమే అధికారులు జీఎస్టీ అమలుపై దృష్టి పెట్టాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహదేవయ్య, సీనియర్ నాయకులు నారా శివయ్యానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లం బ్రహ్మానందరెడ్డికి ఘన నివాళి

రైల్వేకోడూరు అర్బన్ : దివంగత నేత, డీసీసీబీ మాజీ చైర్మన్ కొల్లం బ్రహ్మానందరెడ్డి లేని లోటు నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు తీరనిలోటని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం కొల్లం బ్రహ్మానందరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ కుటుంబంలోని మూడు తరాల నాయకులతో బ్రహ్మానందరెడ్డి సన్నిహితంగా ఉండేవారన్నారు. అలానే వారి ప్రోత్సాహంతో నియోజకవర్గంలో రాజకీయంగా రాణించారన్నారు. ప్రజలు, కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపేవారన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ రమేష్, మండల నాగేంద్ర, రామక్రిష్ణ, నందబాల, శంకరయ్య, రాజ, పుష్పలత, నాగరాజు, డీవీ రమణ, లక్ష్మయ్య, రవినాయుడు, బాబి తదితరులు పాల్గొన్నారు.


బ్రహ్మానందరెడ్డి చిత్రపటానికి నాయకుల నివాళి

పెండింగ్ జీతాలు చెల్లించాలి

రాయచోటి టౌన్ : మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ సోమవారం కోరారు. ఆప్కాస్ వర్కర్లకు వేతనాలు రాకుండా చేయడం అధికారులకు తగదన్నారు. అధికారుల తప్పులకు కార్మికులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే మస్టర్ల దొంగల తీరుతో కాంట్రాక్టు వర్కర్లకు నాలుగు నెలలుగా వేతనాలు రాలేదని, ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

పంచాయతీ భూమిని కాపాడండి

రాయచోటి టౌన్ : గ్రామ పంచాయతీ భూమిని కాపాడాలని బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కు సమస్యను విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గ పరిధిలోని తాటివారిపల్లె పంచాయతీ దేవత నగర్‌లో సామాజిక అవసరాల కోసం కేటాయించిన విలువైన భూమిని ఆక్రమణకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2010లోనే దీనిపై పంచాయతీ అధికారుల ఫిర్యాదు మేరకు తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారన్నారు. కోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ భూ ఆక్రమణకు సంబంధించి ఇప్పటి వరకు కోర్టుకు నివేదిక అందజేయకపోవడంతో భూమి అక్రమార్కుల చేతుల్లోనే ఉందన్నారు. తమరు స్పందించి వెంటనే కోర్టులో రెవెన్యూ అధికారులు శాఖపరమైన నివేదిక సమర్పిస్తూ రీ అప్పీల్ చేసి పంచాయతీ భూమిని కాపాడాలని కోరారు.

రేగడికుంటమ్మా.. చల్లంగా చూడమ్మా

సంబేపల్లె : మండల పరిధిలోని రౌతుకుంట గ్రామం కుంటకిందపల్లె సమీపంలో నూతనంగా నిర్మించిన రేగడికుంటమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కేతిరెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక హోమాలు, పూజలు, అభిషేకాలు చేశారు. వచ్చిన భక్తులకు ఉత్సవ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే

బాబు నిరంకుశ పాలనకు కోర్టు మొట్టికాయలు

రాయచోటి టౌన్ : రాష్ట్రంలో నిరంకుశంగా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబుకు రాష్ట్ర హైకోర్టు మొట్టికాయలు వేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్ అన్నారు. సోమవారం రాయచోటి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి ప్రజలకు పంచుతానంటే ప్రజలు నమ్మారన్నారు. కానీ ఇలా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల జేబులకు చిల్లుపెట్టి ఖజానా నింపుతారనే విషయం తెలియక ప్రజలు మోసపోయారన్నారు. తొలి ఏడాదిలోనే రూ.15,485.36 కోట్లు విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచారని మండిపడ్డారు. వసూలు చేసిన విద్యుత్ చార్జీలు వెంటనే తిరిగి చెల్లించాలని కోర్టు ఆదేశించడం చంద్రబాబు దోపిడీని తప్పుబట్టడమేనన్నారు. అసెంబ్లీ పవిత్రతను మంటగలిపేలా కూటమి పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పాలనపై విసుగు చెందిన ప్రజలు వారిని గద్దె దించి వైఎస్సార్‌సీపీని గెలిపించడం కోసం సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంజీవయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాంబశివ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రనాయక్, పీలేరు నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు నీళ్ల భాస్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు నారాయణ, ప్రసాద్, గంగరాజు, రాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శిబ్యాల విజయభాస్కర్

భక్తిశ్రద్ధలతో బిందె సేవ ఉత్సవం

దసరా వేడుకలు కనుల పండువగా సాగుతున్నాయి. అమ్మవార్లు వివిధ రూపాల్లో దర్శనమిస్తూ భక్తులను కటాక్షిస్తున్నారు. ఉత్సవాల్లో 7వ రోజు ఆర్యవైశ్యుల బిందె సేవ గ్రామోత్సవం వైభవంగా సాగింది. రాజంపేటలో కన్యకాంబ సరస్వతీదేవి రూపంలో భక్తులను ఆశీర్వదించారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

– సాక్షి, నెట్‌వర్క్


ఒంటిమిట్ట: బిందె సేవలో పాల్గొన్న ఆర్యవైశ్య యువకులు


చిట్వేలి: మండల కేంద్రంలో అమ్మవారి బిందెసేవ గ్రామోత్సవం


నందలూరు: బిందెసేవ కార్యక్రమంలో యువకులు


రాయచోటి అర్బన్: కుంకుమార్చనలో భక్తులు


రాజంపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


రాజంపేట టౌన్: శృంగేరి శారదాంబగా మారెమ్మ


రాజంపేట రూరల్: సరస్వతీ దేవిగా కనకదుర్గమ్మ


రాయచోటి టౌన్: సరస్వతీ దేవి అలంకారంలో భద్రకాళి


సిద్దవటం: సరస్వతీదేవి అలంకరణలో దుర్గమ్మ


సుండుపల్లెలో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు